క్లుప్తంగా

పారిశుధ్య పనులు చేపట్టాలి



రుద్రూర్: వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యం పనులు పక్కాగా చేపట్టాలని, దోమలు ప్రభల కుండా చూడాలని జెడ్పీ సీఈవో గోవింద్ సిబ్బందికి సూచించారు. మోస్రా మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. వివిధ రికార్డులు పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. పల్లె ప్రగతి నర్సరీకి సంబంధించిన వివరాలు పరిశీలించారు. ఎంపీడీవో భారతి, ఎంపీవో రఫీ, పంచాయతీ సెక్రటరీ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఈద్గా పనుల పరిశీలన

బోధన్‌టౌన్(బోధన్): పట్టణ శివారులోని ఈద్గాను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి సందర్శించి, బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈద్గా వద్ద ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె అధికారులకు సూచించారు. కమిషనర్ ఖమర్ అహ్మద్, సానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ శంకర్, కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, ఈద్గా కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

వాహనాల తనిఖీ



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా సమీపంలో బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్, వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలను నడుపుతున్న పలువురికి జరిమానా విధించారు. సుమారు 40 వాహనాలు తనిఖీ చేసినట్లు సీఐ ప్రేమ్‌కుమార్ వెల్లడించారు. ఏఎస్‌ఐ గంగాప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు

బోధన్: ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలను బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఒక ప్రటకలో తెలిపారు. పండుగ వేళా స్వచ్ఛత పాటించాలని, ఇంటి పరిసరాలను శుభ్రం ఉండేలా చూసుకోవాలని కోరారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి



బోధన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఏఐఎస్‌బీ(ఆలిండియా స్టూడెంట్ బ్లాక్)రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగరాజు డిమాండ్ చేశారు. పట్టణలో బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం అమలు చేయాలని కోరారు. నాయకులు రాజన్న, సతీష్, శ్రీను, గంగాప్రసాద్, రాకేష్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు



మాక్లూర్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం రాష్ట్ర పునరుద్ధరీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ మేనేజర్ గంగాధర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి సిహెచ్ ప్రగతి, నీల సవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎడపల్లి(బోధన్): మండలం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మెర్సీ, ప్రధాన కార్యదర్శిగా కదం ప్రకాష్‌రావు, కోశాధికారిగా బంజ శంకర్లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏడాది పాటు పని చేయనుంది. క్లబ్ సమన్వయకర్త కరటూరి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల పరిశీలన

రుద్రూర్: ప్రభుత్వం కులవృత్తుల వారికి అందజేయనున్న రూ.లక్ష ఆర్థికసాయానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను బుధవారం మండల అధికారులు సర్వే చేశారు. దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి వారి పనులను పరిశీలించారు. జాబితా రూపొందించి ఉన్నతాధికారులకు అందచేస్తామని వారు పేర్కొన్నారు.

అడుగడుగునా గుంతలే!

- ఆర్మూర్ అంతర్గత రోడ్ల దుస్థితి
- అవస్థలు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లేదారిలో రహదారిపై గుంతల్లో నిలిచిన వర్షపునీరు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని అంతర్గ రోడ్లు గుంతలు, కంకర తేలి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. అడుగడుగున గుంతల వల్ల ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనా, అంతర్గత రోడ్లు మరమ్మతులు నోచుకోవడం లేదు. చిన్నపాటి వర్షం కురిసిన రహదారులపై గుంతలు వర్షపు నీరుతో పూర్తిగా నిండిపోతున్నాయి. దీంతో గుంతలను గమనించని ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వర్షాలు పడకముందే అధికారులు రోడ్లను పరిశీలించి మరమ్మతులు చేస్తే బాగుటుందని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని గోల్‌బంగ్లా ప్రాంతంలో రోడ్డు మధ్యలో గుంత ఏర్పడింది. అలాగే బీటీ రోడ్డు సైతం కుంగిపోయి గుంతలు ఏర్పడ్డాయి. జిరాయత్‌నగర్ వెళ్లేదారిలో బాలుర పాఠశాల ఎదుట చిన్నపాటి చినుకులకు వరదనీరు చేరడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 1300 పాట్ల వద్ద రోడ్లు మరీ అధ్వానంగా ఉన్నాయి. జాతీయ రహదారి 63వ నెంబర్ మహాలక్ష్మీ ఆలయం వద్ద ప్రతి సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు వరదనీరు చేరడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి. అయినా పాలకవర్గం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో అధికారులు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

గుంతలను పూడుస్తాం..



అంతర్గత రోడ్లపై గుంతల వల్ల ప్రమాదాలు కలుగకుండా చర్యలు తీసుకుంటాం. అవసరమైన రోడ్లపై ఏర్పడిన గుంతలను త్వరలోనే మరమ్మతులు చేసి, పూడుస్తా. పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

– ప్రసాద్‌చౌహన్, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

ఇసుక రవాణా మార్గం మార్చాలి!

- ఊర్లో నుంచి ఇసుక ట్రాక్టర్లు నడపొద్దు!
- సుంకెట్ గ్రామస్తుల వినతి
- పట్టించుకోని వ్యాపారులు



సుంకెట్ పెద్దవాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

మోర్తాడ్(బాల్కొండ): మండలంలోని సుంకెట్ ఇసుక పాయింట్ నుంచి ఇసుకను గ్రామంలోని రోడ్డు మార్గంలో కాకుండా గతంలో నిర్ణయించిన దారిలోనే రవాణా కొనసాగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో నుంచి వాహనాలను నడపడం వల్ల ఇబ్బంది కలుగడమేకాకుండా, పంట పొలాలకు నష్టం వాటిల్లితుందని కొందరు గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇప్పటికే గ్రామ పంచాయతీకి లేఖను అందించారు. అయినప్పటికీ బుధవారం ఇసుక పాయింట్‌కు రెవెన్యూ అధికారులు అనుమతి ఇవ్వడం అనేక సందేహాలకు తావిస్తుంది. గతంలో నిర్దేశించిన రోడ్డు మార్గంలో ఇసుకను తరలించుకుంటే తమకు అభ్యంతరం ఉండదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వకూడదని తాము గ్రామ పంచాయతీ ద్వారా లేఖ ఇచ్చినా రవాణాకు వే బిల్లులు జారీ చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక రవాణా కోసం ట్రాక్టర్లు వాగులోకి వెళ్లే సమయంలో వాటిని గ్రామస్తులు అడ్డుకోవడంతో కొంత వివాదం ఏర్పడింది. గతంలోని రోడ్డును వినియోగించుకునే విషయాన్ని పరిశీలిస్తామని వ్యాపారులు చెప్పడంతో ఇసుక రవాణాకు అవకాశం కల్పించారు. గ్రామస్తుల అభ్యంతరంపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదాం



రైతులకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నేతలు

రెంజల్(బోధన్): గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాడుదామని రెంజల్ గ్రామస్తులు పేర్కొన్నారు. రెంజల్‌లోని గాంధీ విగ్రహం వద్ద బుధవారం బీజేపీ కిసాన్ మోర్చ అధ్వర్యంలో స్థానిక రైతులు రిలే దీక్షలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని బందల రోడ్డుతో పాటు శివాలయం ముందు నుంచి మైనార్టీ కాలనీ వరకు రోడ్డు పనులను 2014లో స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు. కానీ ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా, అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు నిలిచిపోయాయన్నారు. ఎమ్మెల్యే షకీల్‌తో పాటు ఎమ్మెల్సీ కవితలు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నియోజకవర్గ నాయకుడు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు ముందుకు రాకుంటే అధికారులే స్వయంగా పను లు పూర్తి చేయించాలని సూచించారు. రైతుల దీక్షకు మద్దతు ప్రకటించారు. బీజేపీ నాయకులు చుక్కరా జుగౌడ్, మాజీ ఎంపీటీసీ లోలపు కిషోర్, వైస్ ఎంపీపీ యోగేశ్, రైతులు పోశెట్టి పాల్గొన్నారు.

రాజకీయలబ్ధి కోసమే అసత్య ఆరోపణలు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేల్పూర్: వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధిపొందాలన్న ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వేల్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. వేల్పూర్‌లోని మంత్రి ప్రశాంత్‌రెడ్డి నివాసంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంతో పాటు, బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. రహదారుల నిర్మాణంలో కాంట్రాక్టరు ద్వారా మంత్రి కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్న మల్లికార్జున్‌రెడ్డి, ఆయన తల్లి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా అదే కాంట్రాక్టరు రహదారులు నిర్మించిన విషయాన్ని మరచిపోయారా అని ప్రశ్నించారు. కమీషన్లు తీసుకోవాల్సిన అవసరం మంత్రికి లేదన్నారు. అభివృద్ధిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు చౌకబారు ఆరోపణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నాయకులు మిట్టపల్లి మహిపాల్, మోహన్‌రెడ్డి, రేగుల్లరాములు, నాగధర్ రెడ్డి, లింబారెడ్డి, రాజేశ్వర్, రాజ్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి, దొల్ల రాజేశ్వర్‌రెడ్డి, తలారి శేఖర్ పాల్గొన్నారు.

భూ పట్టాలు ఇవ్వాలి



ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం సీపీఎం ఆర్మూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకి ఇప్పటివరకు భూ పట్టాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు. పేద ప్రజలకు పట్టాలు అందజేసి ఇల్లు కట్టుకోవడా నికి కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభు త్వం రూ.5 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు పల్లపు వెంకటేష్, ఎల్లయ్య, భువనేశ్వర్, అశోక్, రవి, రాజన్న, కుల్దీప్ శర్మ, సా యిలు, రాజు, రమేష్, నవీద్, సాజిద్ ఖాన్ పాల్గొన్నారు.

నేడు మంద కృష్ణ మాదిగ రాక



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఎమ్మార్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించే జిల్లా మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కనక ప్రమోద్ మాదిగ తెలిపారు. పెర్కిట్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రమోద్ మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే మహాసభలో మంద కృష్ణ మాదిగ ప్రసంగించనున్నట్లు తెలిపారు. మహాసభకు మాదిగ, మాదిగ ఉప కులాలు, సబ్బండ కులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు నాగం రాజేష్, మంద ప్రభాకర్, నాయకులు పీ శ్రీనివాస్, కే శ్రీదీప్, ఎస్ మున్న, వీ శివ, డీ ఆదిత్య పాల్గొన్నారు.

మంత్రి ప్రశాంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదు



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న నాయకులు

భీమ్‌గల్: బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని విమర్శించే స్థాయి బీజేపీ నేత మల్లికార్జున్ రెడ్డికి లేదని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. భీమ్‌గల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు పిచ్చి కూతలు కూస్తున్నారని అన్నారు. మంత్రిపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లుగా వందశాతం ఉత్తీర్ణత

- పదో తరగతి ఫలితాల్లో నికాల్‌పూర్ జెడ్పీ పాఠశాల ఘనత



నికాల్‌పూర్ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

డొంకేశ్వర్(ఆర్మూర్): నాణ్యమైన విద్య, క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోంది మండలంలోని నికాల్పూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల. పదో తరగతి ఫలితాల విషయానికి వస్తే గత ఎనిమిదేళ్లుగా నూరుశాతం ఉత్తీర్ణతతో తిరుగులేకుండా వరుసగా దూసుకెళ్తోంది. ఈ ఘనతకు కారణం అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉపాధ్యాయుల బోధన, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా సాధ్యమైంది. అలాగే నెల వారీగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రగతిని సమీక్షించడం కూడా మరో కారణం. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలకు పాఠశాలలోని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన తోడవడంతో 2016 నుంచి ఇప్పటి వరకు ఏ ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాలేదు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో నలుగురు విద్యార్థులకు 9జీపీఏకు పైన ఫలితాలు వచ్చాయి. విద్య, సౌకర్యాల విషయంలో గ్రామస్తులు కూడా సహకరించడంతో పాఠశాల ఉన్నత స్థాయికి చేరింది. మంచి ఫలితాలు వస్తుండడంతో చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా విద్యార్థులు నికాల్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారు.

నెలకొన్న పలు సమస్యలు...

ఈ ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు మెండుగా ఉన్నప్పటికీ పలు సమస్యలు ఇక్కడి ఉపాధ్యాయులను, విద్యార్థులను వేదిస్తున్నాయి. సైన్స్‌తో పాటు పీఈటీ పోస్టు లేదు. దీంతో ఉన్న ఉపాధ్యాయులపైనే భారం పడుతోంది. ఆటలాడించడం కష్టంగా మారింది. ఒక ఎస్‌జీటీ పోస్టు సైతం ఖాళీగా ఉంది. అదేవిధంగా పాఠశాల గదులను, మూత్రశాలలు శుభ్రం చేయడానికి స్కావెంజర్లు లేకపోవడంతో గత మూడేళ్లుగా టీచర్లే తలా కొంత డబ్బులు వేసుకుని ప్రయివేటు వర్కర్‌ను నియమించుకుని పని చేయిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

నాణ్యమైన విద్య ప్రధాన లక్ష్యం



పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ముఖ్యంగా టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో వరుసగా ఎనిమిదేళ్ల నూరుశాతం ఉత్తీర్ణత వచ్చింది. అందరికంటే ముందుగానే పఠనోత్సవాన్ని పాఠశాలలో ప్రారంభించాం. విద్యార్థులను ప్రభుత్వ బడుల వైపు మళ్లించడానికి మరింత కృషి చేస్తాం.

– అవధూత గంగాధర్, హెచ్ఎం, నికాల్‌పూర్

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

ఎడపల్లి(బోధన్): అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా సిబ్బంది కృషి చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని, పనితీరుపై ఎలాంటి ఆరోపణలు వచ్చిన కఠిన చర్యలు తీసుకుంటామని మండల పర్యవేక్షకురాలు వినోద అన్నారు. మండలంలోని జానకంపేటలో బుధ వారం మండల అంగన్‌వాడీ టీచర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమైనందున కేంద్రాలలో అర్హులైన పిల్లల నమోదును పెంచాలన్నారు. బాలింతలు, గర్భవతులు, పిల్లలకు ప్రతిరోజు కేంద్రంలో వంట చేసి పెట్టాలన్నారు. బీఎల్‌వోలుగా పనిచేస్తున్న వారు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు.



మాట్లాడుతున్న మండల పర్యవేక్షకురాలు

సైబర్ మోసాలపై అవగాహన



దోమలెడ్గిలో మాట్లాడుతున్న ఎస్సై మచ్చేందర్ రెడ్డి

రుద్రూర్: కోటగిరి మండలం దోమలెడ్గి గ్రామంలో బుధవారం ప్రజలకు సైబర్ మోసాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోటగిరి ఎస్సై మచ్చేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. మొబైల్‌కు వచ్చిన ఓటీపీ చెప్పద్దని, గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులు ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయద్దన్నారు. సైబర్ నేరాలపై పూర్తిగా అవగాహన ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.

ఐటీ ఉద్యోగినికి మంత్రి కేటీఆర్ ప్రశంస



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లికి చెందిన ఐటీ ఉద్యోగి బాలేరావు స్వాతిని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. స్వాతి మూడేళ్లుగా టెలిఫర్మార్మెన్స్ అనే సంస్థలో హెచ్ఆర్ లీడర్‌గా పని చేస్తోంది. ఈ సంస్థ త్వరలో హైదరాబాద్‌లోకి ప్రవేశించనున్న నేపథ్యంలో కంపెనీ తరపున హెచ్ఆర్ లీడర్‌గా ఉన్న స్వాతి, కంపెనీ ప్రతినిధులు ఇటీవల మంత్రి కేటీఆర్‌ను కలిశారు. స్వాతి తెలంగాణాలోని గ్రామీణ ప్రాంతానికి చెందిన మహిళ కావడం, కంపెనీలో ఉన్నత స్థాయి హోదా ఉండడంతో మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

చిరు వ్యాపారులకు అండగా ఉంటాం



ఆర్మూర్: చిరు వ్యాపారులకు అండగా ఉంటామని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని చిరు వ్యాపారులకు బుధవారం ఆయన సొంత ఖర్చులతో గొడుగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ.. చిరు వ్యాపారులకు మెప్మా ద్వారా రుణాలు అందజేస్తున్నామన్నారు. వాటిని ఉపయోగించుకొని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకొని జీవన ప్రమాణాలు పెంచుకోవాలని సూచించారు. కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు పండిత్ ప్రేమ్, పవన్, జనార్ధన్‌గౌడ్, సుధాకర్,అంజగౌడ్ ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – ఆదిపురుష్ (3డీ-తెలుగు) – 11.45, 06.00, 9.4
అశ్విన్స్ (తెలుగు) – 3.30

స్క్రీన్-2 – ఎస్‌పీవై (తెలుగు) – 10.50, 1.45, 4.40, 07.35, 10.30

స్క్రీన్-3 – సత్యప్రేమ్‌కీ కథ (హిందీ) – 10.00, 4.10, 10.20
సామజవరగమన -1.10, 7.20

స్క్రీన్-4 – సామజవరగమన -3.40

సంక్షిప్తం

విద్యార్థులకు యూనిఫాంల అందజేత



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల ప్రజాపరిషత్ పాఠశాలలో బుధవారం సర్పంచ్ చాయచందు, విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఎస్ఎంసీ చైర్మన్ రాం కుమార్, హెడ్‌మాస్టర్ సబేరా భేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బోధన్ రూరల్ (బోధన్): మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య సామగ్రి పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్ కుమార్, హెచ్ఎం శ్రీదేవి ఉన్నారు.

దివ్యాంగులకు బస్‌పాసుల పంపిణీ

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని తొండాకూర్, దత్తాపూర్ గ్రామాల్లో బుధవారం నిజామాబాద్ డిపో–1 నుంచి దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. సర్పంచులు దేవన్న, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

నవీపేట: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. నాయకులు నర్సింగ్‌రావ్, తెడ్డు పోశెట్టి, బుచ్చన్న, సూరిబాబు, మల్లేష్, మీన ఉన్నారు.

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి



డొంకేశ్వర్(ఆర్మూర్): దేశంలో 60 శాతమున్న వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని బుధవారం తహశీల్దార్ రవీందర్ నాయక్‌కు ఏఐపీకేఎంఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు దేవన్న, రాజలింగం, గంగాధర్, తదితరులున్నారు.

జైతాపూర్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

ఎడపల్లి(బోధన్): మండలంలోని జైతాపూర్ గ్రామంలో బుధవారం ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రాజ్‌కుమార్, వెంకటేష్ గ్రామస్తులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



బాధితుడికి చెక్కు అందజేస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి: ఏర్గట్ల మండల కేంద్రంలో ఓ బాధిత కుటుంబానికి బుధవారం రూ. 3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. జెడ్పీటీసీ గుల్లె రాములు, పిట్ల మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.